నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా

గురువారం,23 జనవరి 2025 — 8 పేజీలు


## సొంత నిధుల నుంచి మాజీ సిఎం జగన్ రూ.10 లక్షలు సహాయం



**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** స్థానిక 20వ వార్డు బొండాడ వారి వీధికి చెందిన కలిశెట్టి అనసూయమ్మను డబ్బుల కోసం దుండగులు హత్య చేశారు. అప్పట్లో విషయాన్ని పాలకొల్లు నియోజక వర్గ ఇంఛార్జి గుడాల గోపి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి,మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకు వెళ్ళగాఆయన వెంటనే స్పందించి సొంత నిధులనుంచి 10లక్షలు రూపాయలు చెక్కును అందజేశారు. దానిని బుధవారం వైయస్సార్‌సిపి పార్టీ కార్యాలయంలో అనసూయమ్మ కుమారుడు కలిశెట్టి విశ్వనాథ్‌కి అందించారు. ఈకార్యక్రమంలో జిల్లా వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు నర్సాపురం మాజీ శాసనసభ్యులు ముదునూరి ప్రసాద్‌రాజు, పాలకొల్లు నియోజకవర్గ వైసీపీ ఇంచార్జి గుడాలశ్రీహరి గోపాలరావు (గోపి) మాజీ డీసీఎంఎస్ చెర్మన్ యడ్ల తాతాజీ ,న్యాయవాది వైఎస్ఆర్‌సీపీ మహిళా విభాగం స్టేట్‌జాయింట్ సెక్రెటరీ కర్రాజయ సరిత,మామిడిబాబు,కోరగింజల శ్రీనివాస్,శంకరాపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు,

## దేవాదాయ భూముల పరిరక్షణకు

# సమిక్షిగా కృషి

**- దేవాదాయ శాఖ, రెవిన్యూ,పోలీస్ జాయింట్ తనిఖీలు నిర్వహించాలి**





**ఏలూరు,మేజర్‌న్యూస్:** జిల్లాలో దేవాదాయ భూముల పరిరక్షణకు జిల్లాయంత్రాంగం చర్యలు చేపట్టింది. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన వివిధ శాఖల అధికారులతో భూ పరిరక్షణ కమిటీ ఏర్పడింది. ఈ నేపథ్యంలో బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈసమావేశంలో అన్యాక్రాంతమైన భూములను స్వాధీనం చేసుకోవడం, ఉన్న భూముల పరిరక్షణ, లీజుదారుల నుండిలీజు మొత్తాలను వసూలుచేయడం తదితర అంశాలపై దృష్టిసారించాలని నిర్ణయించారు. జిల్లాలో25 మండలాల్లో దేవాదాయ శాఖకు సంబంధించిన భూములను మండలాల వారీగా సమగ్ర నివేదికను తయారుచేసి శుక్రవారం నాటికల్లా వివరాలు సమర్పించాలని కలెక్టర్ దేవాదాయ శాఖ అధికారులను ఆదేశించారు.ఈనివేదికలో మండలాల్లో ఉన్న దేవాదాయ శాఖ మొత్తం భూమి (సర్వే నెంబర్లతో),అన్యాక్రాంతమైన భూమి,లీజుకిచ్చిన భూమి, ఖాళీగా ఉన్నభూమి, సమాచారాన్ని పొందుపర్చాలని ఆదేశించారు. దీని ఆధారంగా రెవిన్యూ పరంగా చేయవల్సిన ప్రక్రియను సంబంధిత రెవిన్యూ డివిజనల్ అధికారి,మండలతహశీల్దార్లకు తెలియపర్చాలని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం దేవాదాయ భూముల పరిరక్షణకు సూచించిన మార్గదర్శకాలను సంబంధిత శాఖ అధికారులు అధ్యాయనం చేసి దేవాదాయ భూముల పరిరక్షణకు సమిక్షిగా కృషి చేయాలన్నారు. సమావేశంలో

- తరువాయి 2లో..

## ఆడ పిల్లల రక్షణకు

# ప్రతి ఒక్కరు తోడ్పాటునివ్వాలి

**- బేటి బచావో బేటి పడావోపై అవగాహనకు ర్యాలీ**

**- స్వయంగా బైక్ డ్రైవ్ చేస్తూ ర్యాలీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ నాగరాణి**








**భీమవరం,మేజర్‌న్యూస్ :** ఆడపిల్లలు ప్రశాంతమైన సురక్షిత వాతావరణంలో పెరిగేందుకు రక్షణగా నిలుస్తూ, వారి విద్యకు, అన్ని రంగాల్లో ప్రాతినిధ్యం వహించేలా ప్రతి ఒక్కరు తోడ్పాటునివ్వాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి కోరారు.కేంద్ర ప్రభుత్వం సూచనల మేరకు 'బేటి బచావో బేటి పడావో' (ఆడపిల్లలను రక్షించండి – ఆడపిల్లలకు చదువు చెప్పండి) కార్యక్రమాన్ని జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జువ్వలపాలెం రోడ్డులోని (బాంబే స్వీట్స్ షాప్ వద్ద) మహాత్మ గాంధీ విగ్రహం నుండి అల్లూరి సీతారామరాజు విగ్రహం వరకు కార్యక్రమంపై అవగాహనపై బైక్ ర్యాలీని ఏర్పాటు చేయడం జరిగింది. తొలుత మహాత్మాగాంధీ విగ్రహానికి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బైక్ ర్యాలీని స్థానిక శాసనసభ్యులు పులపర్తిరామాంజనేయులు జెండాఊపి ప్రారంభించగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్వయంగా బైక్‌ను డ్రైవ్ చేస్తూ ర్యాలీలో

- తరువాయి 2లో..



## రూ.100 కోట్లతో 'పాలకొల్లు'లో

# అభివృద్ధి పనులు

**– ఏటుగట్టు పటిష్టతకు**

**శాశ్వత పరిష్కారం : మంత్రి డా.'నిమ్మల'**

**యలమంచిలి,మేజర్‌న్యూస్:** పాలకొల్లు నియోజక వర్గంలో ఆరునెలలు కాలంలో 60 గ్రామాలకు రూ.100 కోట్లు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని,రానున్న కాలంలో దశలు వారీగా అన్ని పనులుపూర్తి చేస్తామని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల

- తరువాయి 2లో..



## అయోధ్య బాలరాముడి ప్రాణ ప్రతిష్ట సందర్భంగా శోభాయాత్ర

**– బయ్యనగూడెంలో ప్రారంభించిన గారపాటి చౌదరి**



**కొయ్యలగూడెం,మేజర్‌న్యూస్:** అయోధ్య బాలరాముని ప్రాణప్రతిష్ట జరిగి ఏడాది పూర్తి అయిన సందర్భంగా కొయ్యలగూడెం మండలం బయన్నగూడెం గ్రామంలో విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో శోభయాత్ర ఘనంగా నిర్వహించారు. బయ్యనగూడెంలోని పెద్ద రామాలయం నుండి శోభాయాత్రను ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి ప్రారంభించి పాల్గొన్నారు. గ్రామంలోని ప్రధాన వీధుల

- తరువాయి 2లో..

## శెట్టిబలిజ యువసేన నాయకుడు వాసును పరామర్శించిన మంత్రి సుభాష్





**నరసాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** శెట్టి బలిజ యువసేన నాయకుడు గుత్తులవాసు ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు.బుధవారం మండలంలోని సీతారామపురంలో గల వాసు ఇంటికి కార్మికశాఖమంత్రి వాసంశెట్టి సుభాష్ విచ్చేసి పరామర్శించారు.అనంతరం సీతారామాపురం కల్యాణ మండపంలో యలమంచిలి మండలం దొడ్డిపట్ల గ్రామానికి చెందిన కడిమి కిరణ్ మణికంఠ కి బోన్ కెన్సర్ నిమిత్తం శెట్టిబలిజ యువసేన వాట్సాప్ గ్రూప్స్ ద్వారా సేకరించిన 2,22,000 రూపాయలు మణికంఠ భార్యకి మంత్రి సుభాష్ అందించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎంతోమంది ఆపదలో ఉన్న వారిని శెట్టి బలిజ యువసేన ఆదుకుంటుందని అన్నారు. ఈసంఘంలో ఉన్న యువకులు చిన్నపాటి ఉద్యోగాలు, వ్యాపారాలు చేసుకుంటున్నప్పటికీ ఎవరైనా ఆపదలో ఉన్నారని తెలిస్తే వెంటనే

- తరువాయి 2లో..

# ఆడ పిల్లల రక్షణకు ప్రతి ఒక్కరు తోడ్పాటునివ్వాలి

**మొదటిపేజి తరువాయి**

పాల్గొనడం విశేషంగా ఆకట్టుకుంది.సుమారు 200 బైక్‌లతో ప్రత్యేకంగా మహిళలు, విద్యార్థినులు బైక్ ర్యాలీలో పాల్గొని జిల్లా కలెక్టర్‌ను అనుసరించడం జరిగింది.ప్లకార్డులను ప్రదర్శిస్తూ ప్రారంభమైన బైక్ ర్యాలీ జువ్వలపాలెం రోడ్‌లోని అల్లూరి సీతారామరాజు స్మృతి వనంకు చేరుకోవడంతో ముగిసింది. అల్లూరి సీతారామరాజు విగ్రహం ముందు ఏర్పాటుచేసిన సైన్ బోర్డుపై మహిళలకు రక్షణ, విద్యకు మద్దతును ప్రకటిస్తూ ప్రతి ఒక్కరు సంతకాలు చేయడం జరిగింది. 'బేటి బచావో బేటి పడావో"అవగాహన ర్యాలీ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఆడపిల్లలకుసమాజంలో అన్నిరంగాలలో ప్రాతినిధ్యం కల్పిస్తూ ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేయించి ఆడపిల్లలను మొగ్గలోనే తుంచేసేలా భ్రూణ హత్యలకు పాల్పడడం హేయమైన చర్యగా అభివర్ణించారు. బేటి బచావో బేటిపడావో" కార్యక్రమంలో భాగంగాజిల్లాలో జనవరి 22 నుండి మార్చి 8 వరకు వివిధ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ ఆడపిల్లలు అన్నిరంగాల్లో ముందు ఉండేలా ప్రోత్సహించాలని అన్నారు. భేటీ బచావో భేటీ పడావో కార్యక్రమం ప్రారంభించి10 సంవత్సరములు పూర్తిచేసుకున్న సందర్భంలో భీమవరం పట్టణంలో బైక్‌ర్యాలీ ప్రారంభించడం జరిగిందన్నారు.ఈకార్యక్రమంలో జిల్లాస్త్రీ,శిశు సంక్షేమశాఖఅధికారి సుజాతరాణి,జిల్లావిద్యాశాఖఅధికారి ఇ.నారాయణ, వైద్యశాఖ డిపిఎంఓ ధనలక్ష్మి, గ్రామ వార్డు సచివాలయం అధికారి వై. దోసి రెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్లు కె.నాగేశ్వరరావు, సంఘ సేవకులు కంతేటి వెంకటరాజు, స్థానిక నాయకులు ఇందుకూరి రామలింగరాజు, చిన్న మల్ల చంద్రశేఖర్, సిడిపిఓలు, స్త్రీ,శిశు సంక్షేమ శాఖ సిబ్బంది, కళాశాల విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనాలు, ఇతర నేరాల నిరోధానికి సిసి కెమెరాలు






**కైకలూరు,మేజర్ న్యూస్,** జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్ డిఎస్పీ శ్రావణ్ కుమార్ ఆదేశాలపై కైకలూరు టౌన్‌లో దొంగతనాలు,ఇతర నేరాలను నిరోధించాలని ముఖ్య ఉద్దేశంతో టౌన్ సిఐ పి కృష్ణ ,టౌన్ ఎస్ఐలు డి వెంకట్ కుమార్,ఆర్ శ్రీను లు పోలీస్ స్టేషన్ నందు గోల్డ్ షాప్ యజమానులతో సీసీ కెమెరాలు ప్రాముఖ్యత గురించి సమావేశమును నిర్వహించారు. నేర నిరోధంలో సి, సి.టి.వి ఉపయోగాల గురించి వివరించి అన్ని గోల్డ్ షాపుల్లోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, అదేవిధంగా టౌన్ నందు ఒక ప్రాజెక్టు వర్క్‌గా పోలీస్ వారు టౌన్ అంతా కూడా సీసీ కెమెరాలు ఏర్పాటుకు గోల్డ్ షాప్ యజమాని సహాయ సహకారాలు అందించాలని కోరారు. అదే విధంగా ఎన్జీవో కాలనీ నందు డీసీ ఎన్ రాజు సహకారంతో రెండు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడమైనది అన్నారు. సీసీ కెమెరాలు ఒక ప్రాజెక్టు వర్కుగా చేయాలని ఉద్దేశంతో ప్రజలందరూ కూడా సీసీ కెమెరాలు ఏర్పాటుకు తగిన సహాయ సహకారాలు అందించి, నేరాలు జరగకుండా ఉండేలాగా కృషి చేయాలని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో గోల్డ్ షాప్ యాజమాన్యాలు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## పేదలకు రుణాల మంజూరు విషయంలో జాప్యం వద్దు



**– వెలుగు సిబ్బందికి సూచించిన ఎమ్మెల్యే బాలరాజు**

**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** నిరుపేదలకు రుణాలు మంజూరు విషయంలో అలసత్వం చేయకుండా త్వరితగతన రుణాలు అందించేందుకు కృషి చేయాలని వెలుగు సిబ్బందికి పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు సూచించారు. బుధవారం బర్రింకలపాడులోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో వెలుగు సిబ్బందితో ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ వెలుగు కార్యాలయం సిబ్బంది పనితీరు బాగుందని అన్నారు. ఎక్కువమంది పేదలకు రుణాలు మంజూరు చేసే విషయం లో ఇంకా శ్రద్ధ చూపాలని అన్నారు. ప్రభుత్వం అందించే ప్రతి అభివృద్ధి పథకాలను ప్రజలకు అవగాహన కల్పించి అర్హత ఉన్నవారికిచేరవేయలన్నారు.గ్రామాల్లో సమస్యలు ఏమున్నా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిఎం ఝాన్సీ, సీసీలు, సిఏలు సిబ్బంది పాల్గొన్నారు.

## అమిత్ షా వ్యాఖ్యలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ నిరసన ర్యాలీ




**భీమవరం,మేజర్‌న్యూస్ :** పట్టణంలో డా. బి.ఆర్. అంబేద్కర్ పై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బుధవారం ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ కార్యాలయం నుండి అంబేద్కర్ సెంటర్ వరకు సాగిన ఈ ర్యాలీలో నేతలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐసిసి రాష్ట్ర జాయింట్ సెక్రటరీ డాక్టర్ ప్రవళిక వర్మ హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ 'జై బాపూ, జై భీమ్, జై సవిధాన్" అనే నినాదంతో ఈ కార్యక్రమాన్ని పీసీసీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల రెడ్డి పిలుపు మేరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.డాక్టర్ పాలక్ వర్మ తన ప్రసంగంలో, 'భారత స్వాతంత్ర్యం మహాత్మా గాంధీ, నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, డా.బి.ఆర్. అంబేద్కర్ వంటి మహానీయుల త్యాగాల ఫలితం. పార్లమెంట్ సాక్షిగా అమిత్ షా అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా అభ్యంతరకరమైనవి. ఆయనను వెంటనే కేంద్ర కేబినెట్ నుండి తొలగించాలని డిమాండ్ చేస్తున్నాం" అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లాఅధ్యక్షులు ఏఐసీసీ పాలక్ వర్మ , రాష్ట్ర ఇంచార్జ్ కిరణ్ రెడ్డి, జిల్లా ఇంచార్జ నాగేశ్వరరావు పాతపాటి హరికుమారరాజు, జిల్లా ఎస్‌సి సెల్ ప్రెసిడెంట్ కాకర రాజ్ కుమార్ ఏడు నియోజకవర్గ కో ఆర్డెంటర్‌లు కాంగ్రెస్ నాయకులుకార్యకర్తలు, స్థానిక నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# సేంద్రీయ వ్యవసాయంలో అధునాతన సాగుల అనుసంధానం



**భీమడోలు, మేజర్ న్యూస్:** సేంద్రీయ వ్యవసాయానికి, సాగులో అమలు చేసే అధునాతన విధానాలు అనుసంధానం ఇస్తే ఫలితాలు ఉత్తమంగా ఉంటాయని టిడిపి ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు తెలిపారు. అంబరుపేట గ్రామపంచాయతీ పరిధిలోని వడ్లపట్ల గ్రామానికి చెందిన ఇద్దరు రైతులు కేతా నాగరాజు, రామిశెట్టి రత్నారావు పక్కపక్కనే పది ఎకరాలలో వరి సాగు చేస్తున్నారు. పూర్తిస్థాయి సేంద్రియ విధానంలో సాగు కొనసాగుతుంది. ప్రస్తుతం పైరుపై చీడ, పీడల నివారణకు రసాయనాలను పిచికారి చేయవలసిన ఆవశ్యకత ఏర్పడింది. కూలీలతో పోల్చుకుంటే వ్యవసాయ శాఖ ప్రవేశపెట్టిన డ్రోన్ విధానంలో పిచికారి చేస్తే తక్కువ వ్యవధిలో అతి తక్కువ ఖర్చుతో పైరుకు పూర్తిస్థాయి పిచికారీ అవసరాలు అందుతాయని వారికి వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. మండల వ్యాప్తంగా కురెళ్ళగూడెం గ్రామానికి చెందిన ఒక రైతు మాత్రమే ఇంతవరకు డ్రోన్ వినియోగంపై శిక్షణ పొందారు. కానీ డ్రోన్ అందుబాటులో లేకపోవడంతో కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్ అధికారులతో రైతులు సంప్రదించారు. వారి సహాయ సహకారాలతో డ్రోన్ ద్వారా బుధవారం సాయంత్రం రసాయనాల పిచికారీ చేసే విధానాన్ని అమలు చేశారు. పూర్తిస్థాయిలో విజయవంతమైన సదరు ప్రయోగాన్ని గన్ని వీరాంజనేయులుతో పాటు మాజీ ఎంపిపిలు సిరి బత్తుల కొండబాబు, రామ తులసమ్మ, ఈతకోట బాబి తదితరులు పరిశీలించారు.ఈ సందర్భంగా గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం రైతులను ఆదుకునేందుకు వ్యవసాయ యాంత్రీకరణ విధానా లకు ప్రాధాన్యతను ఇస్తుందని, రైతులు సద్వినియోగపరుచుకోవాలని కోరారు

## దేవాదాయ భూముల పరిరక్షణకు సమిక్షిగా కృషి

**మొదటిపేజి తరువాయి**

జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి,అడిషనల్ ఎస్పీ ఎన్.సూర్య చంద్రరావు, డిఆర్‌ఓ వి.విశ్వేశ్వరరావు, నూజివీడు సబ్‌కలెక్టర్ బి.స్మరణ్‌రాజ్, దేవాదాయశాఖ అసిస్టెంట్ కమీషనరు వి.హరి సూర్యప్రకాష్, ఆర్డివోలు అచ్యుత అంబరీష్, ఎం.వి.రమణ, నగర పాలక సంస్థ కమీషనరు ఎ.భానూప్రతాప్,డిపివో కె.అనురాధా, ల్యాండ్ సర్వే ఎస్‌హెచ్ ఎండిఅన్సారీ,జిల్లారిజిస్ట్రార్ కె.శ్రీనివాస రావు, వివిధ దేవాలయాల ఇవోలు, ఇన్స్పెక్టర్లు, పాల్గొన్నారు.

## రూ.100 కోట్లతో 'పాలకొల్లు'లో అభివృద్ధి పనులు

**మొదటిపేజి తరువాయి**

రామానాయుడు అన్నారు. బుధవారం యలమంచిలి మండలం ఊటాడ, యలమంచిలి, అడవిపాలెం గ్రామాల్లో కోటి రూపాయలతో వివిధ అభివృద్ధి పనులకు మంత్రి రామానాయుడు శ్రీకారం చుట్టారు. ఆయన స్వయంగా మోటరు సైకిల్ నడుపుతూ ప్రజలకు అభివాదాలు చేసుకుంటూ, యోగ క్షేమాలను అడిగి తెలుసుకుంటూ, అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. గ్రామాలలో ప్రజలు అడుగడుగునామంత్రికి ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ ఏటుగట్టు పటిష్టతకు శాశ్వత చర్యలు తీసుకుని ఈప్రాంత ప్రజలను ముంపునుండి కాపాడతామని, ఎవరు ఆందోళన చెందవలసిన పనిలేదన్నారు.గత ప్రభుత్వంలో పంచాయతీలకు కేంద్ర ఆర్థిక సంఘం ఇచ్చిన నిధులతో పాటు పంచాయతీల సొమ్మును కూడా దారి మళ్ళించి,పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేశారన్నారు.గత ప్రభుత్వం గ్రామ పంచాయతీల నిధులను కాజేసి సర్పంచులను బిక్ష మెత్తుకునేలా చేస్తే, నేటి కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులిచ్చి,గ్రామ పాలక వర్గాన్ని గౌరవంగా తలెత్తుకునేలా చేసిందన్నారు. గత ప్రభుత్వ అధినేత వేల కోట్ల ప్రజాధనంతో విలాస వంతమైన ప్యాలెస్ లు నిర్మించుకుంటే,నేడు చంద్రబాబు రాష్ట్రానికి పెట్టుబడులు సాధించడం ద్వారా పరిశ్రమలు, పారిశ్రామిక వేత్తలను రప్పించేందుకు కృషి చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకు తోడుగా ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ ఉన్నారని వీరికి తోడుగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారాలతో రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు గ్రంధి నాగవెంకట పవన్ కుమార్,డిఇలు కలవకొలను దుర్గారామ స్వామి,పి.శ్రీనివాస రావు, రామాయణం త్రిమూర్తులు, యంపిడివో కార్యాలయ ఏవో జి. శ్రీనివాస రావు,పంచాయతీ రాజ్ సహాయక ఇంజనీరు వై.వి.ఆర్. నాగేశ్వర రావు, వివిధ శాఖల అధికారులు,గ్రామ సర్పంచులు బుడితి జయరాజు, బర్రె మేరీ, నాయకులు మామిడిశెట్టి పెద్దిరాజు,బోనం నాని, చెరుకూరి అంజిబాబు, ఉన్నమట్ల కబర్ధి,బొప్పన హరి కిషోరు,తోటకూర అప్పల నరసింహ రాజు, చిట్టూరి సీతారామాంజనేయులు, అరిమిల్లి రామ శ్రీనివాసు, కడలి గోపాలరావు,మాత రత్నరాజు,తాళ్ళ నాగరాజు, కోడి విజయ భాస్కర్,పీతల శ్రీనివాసు, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య బాలరాముడి ప్రాణ ప్రతిష్ట సందర్భంగా శోభాయాత్ర

**మొదటిపేజి తరువాయి**

గుండాసాగిన శోభా యాత్రలో పెద్ద సంఖ్యలో హిందూ బంధువులు జై శ్రీరామ్ నినాదాలు చేస్తూ పాల్గొన్నారు. ప్రతి ఏడాది జనవరి 22వ తేదీని పవిత్రంగా భావించి శోభాయాత్ర నిర్వహించుకోవాలని,అందరూ కులాలకు అతీతంగా ఐకమత్యంతో మెలగాలని గారపాటి చౌదరి అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీపాద కృష్ణ ప్రభుదాసు, ఎర్రవుల బాబి, కలలగంటి శ్రీను, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## శెట్టిబలిజ యువసేన నాయకుడు వాసును పరామర్శించిన మంత్రి సుభాష్

**మొదటిపేజి తరువాయి**

స్పందించి నిధులు సమీకరించుకోవడం, బాధితులను ఆదుకోవటం గర్వించదగ్గ విషయం అన్నారు.ఈ సందర్భంగాయువసేన సభ్యులను మంత్రి అభినందిం చారు.ఈకార్యక్రమంలో శెట్టిబలిజ యువసేన అధ్యక్షులు గుబ్బల రాజేష్, ట్రెజరర్ గుత్తుల వాసు, శెట్టిబలిజ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు మెడకు ఉరితాడులా కేంద్రం నూతన చట్టాలు

**- 26న నిరసన ర్యాలీలను జయప్రదం చేయండి**

**- సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా సమావేశం పిలుపు**



**ఏలూరు,మేజర్‌న్యూస్:** వ్యవసాయాన్ని కార్పొరేటీకరణ చేసేందుకు రైతు మెడకు ఉరితాడులా వ్యవసాయ సాంకేతిక చట్టం, సహకార చట్టం వంటి కేంద్రం నూతన చట్టాలు తీసుకువస్తోందని రైతు, వ్యవసాయ కార్మిక, కార్మిక సంఘాల నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం ఏలూరు పవరుపేట లోని అన్నే భవనంలో సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా సమావేశం నిర్వహించారు. ఈనెల 26న కేంద్ర ప్రభుత్వ రైతు, కార్మిక వ్యతిరేక విధానాలపై జరుగుతున్న నిరసనలు,ర్యాలీలను విజయవంతం చేయాలని సమావేశం పిలుపునిచ్చింది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్,బికెఎంయు జిల్లా అధ్యక్షులు బండి వెంకటేశ్వరరావు, రైతు కూలీ సంఘం (ఆంధ్రప్రదేశ్) జిల్లా కార్యదర్శి షేక్ బాషా,ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ ,ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఆర్.శ్రీనివాస డాంగే, జిల్లా నాయకులు పుప్పాల కన్నబాబు, అఖిలభారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్.సుందర్రావు, టి.సత్యనారాయణ, ఐఎఫ్‌టియు ఏలూరు నగర ఉపాధ్యక్షులు ఎస్.అప్పారావు, నాయకులు బి. సత్యనారాయణ మాట్లాడారు.

ఢిల్లీ రైతు ఉద్యమం సందర్భంగా రాతపూర్వకంగా ఇచ్చిన వాగ్దానాలను కేంద్ర ప్రభుత్వం గాలికి వదిలివేసిందని విమర్శించారు. రైతు ఉద్యమానికి తలవంచి రద్దు చేసిన చట్టాలలోని విధానాలతోనే తిరిగి కొత్త చట్టాలను తీసుకు వస్తోందని ఆందోళన చేశారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన సహకార చట్టం, వ్యవసాయ సాంకేతిక చట్టం మొత్తం రైతాంగాన్ని కార్పొరేట్ కంపెనీల పెత్తనం క్రిందకు తెచ్చేందుకేనని అన్నారు. సహకార చట్టంలో చేసిన మార్పుల వల్ల సహకార పరపతి సంఘాలు, పాడి సహకార సంఘాలు, మత్స్య సహకార సంఘాలు మొత్తాన్ని కార్పొరేట్ కంపెనీల గొడుగు క్రిందకు చేర్చడమే లక్ష్యంగా ఉన్నాయన్నారు. విద్యుత్ సవరణ చట్టాన్ని యథాతథంగా స్మార్ట్ మీటర్లు ఏర్పాటుకు ప్రయత్నాలు చేస్తోందని,ఏప్రిల్ 1నుండి 4 లేబర్ కోడ్ల అమలుకు పూనుకున్నదని చెప్పారు. రైతాంగం జరుపుతున్న పోరాటాలకు తలొగ్గి చర్చలు జరపడానికి కేంద్రం అంగీకరించిం దని, ఈ చర్చలలో ప్రస్తుతం తెస్తున్న చట్టాలు రద్దు చేసి రైతులు కోరుతున్న సి2ఎ50 ప్రకారం మద్దతు ధరలు గ్యారంటీ చట్టం, రైతులు, వ్యవసాయ కార్మికుల రుణ విముక్తి చట్టం తేవాలని డిమాండ్ చేశారు.

# 25న జరిగే జాతీయ ఓటర్ల దినోత్సవం విజయవంతం చేయాలి

**- టి.నరసాపురం తహశీల్దార్ టి సాయిబాబా**



**టి.నరసాపురం,మేజర్‌న్యూస్:** మండలంలో ఈనెల 25న నిర్వహించే జాతీయ ఓటర్ల దినోత్సవం పై అవగాహన కార్యక్రమాలు విజయవంతం చేయాలని తహసీల్దార్ టి.సాయిబాబా కోరారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని ఓట్ ఫర్ ష్యూర్ అనే నినాదంతో ఈనెల 25న మండలస్థాయి గా ఓటుహక్కు వినియోగం పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిఒక్కరూ తప్పనిసరిగా ఓటుహక్కు వినిగించుకోవడం, 18ఏళ్ళు నిండిన ప్రతిఒక్కరూ ఓటుహక్కు పొందడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. మండలస్థాయిగా జరిగే ఈ కార్యక్రమాలలో ప్రతి పోలింగ్ బూత్ పరిధి, ప్రభుత్వ పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంతే కాక విద్యార్థులకు ఆటల పోటీలు, సీనియర్ ఓటర్లకు, స్వాతంత్ర్య సమర యోధులకు సత్కారాలు, కొత్తగా నమోదైన ఓటర్లకు కార్డులు పంపిణీ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమాలలో ఓటర్లంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# దీపం పథకం ఫిర్యాదులపై 17 మంది ఎల్ పిజి డీలర్లకు నోటీసులు




**- ఫిర్యాదులు రుజువైతే గ్యాస్ ఏజెన్సీలు బ్లాక్ లిస్టులో పెట్టి లైసెన్సులు రద్దు**

**ఏలూరు,మేజర్ న్యూస్:** దీపం పథకం లబ్దిదారుల నుంచి వచ్చిన ఫిర్యాదుల పై విచారించి 17 మంది ఎల్ పిజి డీలర్లకు నోటీసులు ఇవ్వడం జరిగిందని జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి తెలిపారు. స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో బుధవారం దీపం పథకం అమలుపై జిల్లాలోని గ్యాస్ డీలర్లు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులు, పౌర సరఫరాల శాఖ అధికారులతో జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దీపం పథకంపై లబ్దిదారుల నుంచి వచ్చిన ఫిర్యాదులపై విచారణ అనంతరం రుజువు అయ్యిన యెడల సదరు గ్యాస్ ఏజెన్సీలపై తగు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆదే విధంగా సంబంధిత ఏజెన్సీలను బ్లాక్ లిస్టులో పెట్టి వారి లైసెన్సులను రద్దు చేస్తామని హెచ్చరిం చారు. దీపం పథకం కింద ఉచితంగా గ్యాస్ సిలిండర్లు పొం దుతున్న సిలిండర్లకు తాము చెల్లించిన నగదు మూడు రోజుల్లోపు తమ ఖాతాల్లో జమ అవుతున్నాయని పలువురు లబ్దిదారులు సంతోషం వ్యక్తం చేశారని ఆమె తెలిపారు. లబ్దిదారులు దీపం 2 ఉచిత గ్యాస్ పథకం కింద చెల్లించాల్సిన అసలు బిల్లుకు అదనంగా రూ.80 నుండి రూ.150 వరకు కొన్ని గ్యాస్ ఏజెన్సీల డెలివరీ బాయ్‌లు వసూలు చేస్తున్నారని ఫిర్యాదులు వస్తున్నాయని అటువంటి చర్యలకు పాల్పడితే సంబంధిత గ్యాస్ ఏజెన్సీ డీలర్లు బాధ్యత వహించాల్సి వుంటు oదని హెచ్చరించారు. వినియోగదారుడు సంబంధిత అయిల్ మార్కెటింగ్ కంపెనీ సేల్స్ అధికారికి,మండల తహశీల్దార్/ పౌరసరఫరాల తహశీల్దార్ లేదా జిల్లా పౌర సరఫరాల అధికారి వారికి పిర్యాదు చేయాలని లేదా టోల్ ఫ్రీ నెం 18004256453/1967 టోల్ ఫ్రీ నెంబర్లుకి కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చన్నారు. ప్రతీ గ్యాస్ కంపెనీ డెలివరీ సమయంలో హ్యాండిల్ వేయింగ్ స్కేలు" వినియోగదారుని వద్దకు తీసుకువెళ్లాని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.సమావేశంలో డిఎస్ఓ ఆర్.ఎస్.ఎస్ సత్యనారాయణ రాజు,హెచ్ పిసిఎల్ ఎం .వెంకటేశ్వర్లు, ఐఓసిఎల్ ప్రసాద్ , తూనికల కొలతల ఇన్స్పెక్టర్,పౌర సరఫరా డిప్యూటి తహశీల్దార్లు,జిల్లాలో గల గ్యాస్ డీలర్లు అందరూ పాల్గొన్నారు.

## డా.కేకేఆర్‌హ్యాపీ వ్యాలీ సందర్శించిన శాంతబయోటెక్ చైర్మన్



**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్:** మండల పరిధి చొప్పరమెట్ల గ్రామ శివారు తాడేపల్లిలో గల డా.కేకేఆర్ హ్యాపీ వాలీ స్కూల్‌ను పద్మభూషణ్ గ్రహీత శాంతబయోటిక్ చైర్మన్ డా' వరప్రసాద్ రెడ్డి బుధవారం సంద ర్శి ంచారు.ఈ కార్యక్ర మంలో భాగంగా పాఠశాల ప్రాంగణంలో నెలకొల్పిన తెలుగు తల్లి విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. తదనంతరం విద్యార్థులంతా కలిసి మా తెలుగు తల్లికి మల్లెపూదండ అనే గేయాన్ని ఆలపించారు. డాక్టర్ కేకేఆర్ పాఠశాల ఉచిత విద్య ప్రోగ్రాంలో విద్య అభ్యసిస్తున్న ప్రతిభా విద్యార్థులను ఉద్దేశించి డా'రెడ్డి మాట్లాడుతూ నేటి పరిస్థితులలో విద్యార్థులకు చదువులలో సంస్కారం లోపిస్తుందని, నేటి పరిస్థితులలో చదువులతో పాటు నైతిక విలువలు, సంస్కారంతో పాటు కృతజ్ఞతా భావం కలిగి ఉండాలని, కృషితో నాస్తి దుర్భిక్షమ్ అని విద్యార్థులకు ఉద్బోధ చేశారు.ఈ కార్యక్ర మంలో హ్యాపీ వ్యాలీ పాఠశాల అధినేత కొసరాజు కోటేశ్వర రావు,డైరెక్ట్ ఆనంద్ కుమార్, డీన్ రఘురాం, ప్రిన్సిపల్ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ చెందిన ఉపాధ్యాయులు సంతోషంగా జీవించాలి



**ఏలూరు,మేజర్ న్యూస్:** ఎంతోమంది విద్యార్థులను బావిభారత పౌరులుగా తీర్చిదిద్ది పదవీ విరమణ చెందిన ఉపాధ్యాయులు మంచి ఆరోగ్యంతో కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జీవించాలని. నగరపాలక సంస్థ కో-ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, కమిషనర్ ఏ.భాను ప్రతాప్ అన్నారు. బుధవారం సాయంత్రం నగరపాలక సంస్థ కార్యాలయంలోని మేయర్ చాంబర్లో ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ స్కూల్స్‌లో పనిచేస్తు రిటైర్మెంట్ అయినా ఉపాధ్యాయులు 8 మందికి,అనారోగ్య కారణాలతో వాలంటరీ రిటైర్మెంట్ తీసుకున్న ఒకరికి,మరణించిన ఒకరి కుటుంబ సభ్యులకు వారికి చెల్లించవలసిన ప్రావిడెంట్ డబ్బులను మొత్తం 10 మందికి చెక్కులు రూపేనా 39 లక్షల 28 వేల రూపాయలను అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కమిష నర్ జి.చంద్రయ్య,మేనేజర్ మూర్తి, అకౌంటెంట్ లింగేశ్వరి ఉపాధ్యాయసంఘనాయకులుఎస్.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన జేఈఈ మెయిన్స్ మొదటి విడత పరీక్షలు



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** దేశ వ్యాప్తంగా ఉన్న జాతీయ సాంకేతిక విద్యా సంస్థల్లో ప్రవేశాలకు గానూ నిర్వహించే ప్రవేశ పరీక్ష జేఈఈ మెయిన్స్ మొదటి విడత పరీక్ష బుధవారం ప్రారంభమయింది. పరీక్ష కోసం బుధవారం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా వ్యాప్తంగా మూడు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. శ్రీ వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో ఉదయం సాయంత్రం రెండు పూటల పరీక్ష నిర్వహించగా ఉదయం జరిగిన పరీక్షకు 219 మందికి 217 మంది, సాయంత్రం జరిగిన పరీక్షకు 221 మందికి గానూ 220 మంది పరీక్షకు హాజరు అయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ మరియు చీఫ్ సూపరింటెండెంట్ డాక్టర్ రత్నాకరరావు తెలిపారు. మెయిన్స్ పరీక్షలు ఈ నెల 30 వరకు జరగనున్నట్లు ఆయన తెలిపారు. పరీక్ష కేంద్రం కో ఆర్డినేటర్ నటరాజ్, సిస్టమ్ అడ్మిన్ కొల్లా సురేష్ మరియు టీసీఎస్ సంస్థ ప్రతినిధులు పరీక్షా నిర్వహణను పర్యవేక్షించారు.

# అన్నివేళలా అందుబాటులో ఉంటా





**– ఏరియా ఆసుపత్రి తనిఖీలో ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్**

**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** అనారోగ్యం ఉన్న వ్యక్తులకు (రోగులకు) ఏ సమయంలో అయినా ఆపద వస్తే స్వయంగా తనకు ఫోన్ చేయవచ్చని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెం ఏరియా ఆసుపత్రిని బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి మొత్తం కలియతిరిగి రోగుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ముందుగా మెడికల్ రూమ్ పరిశీలించి అక్కడ గడువు దాటిన మందులు ఉన్నాయా లేదో తనిఖీ చేశారు. టెస్టింగ్ ల్యాబ్ లో అన్ని మిషన్లు సరిగా పని చేస్తున్నాయ లేనిది చూశారు. వార్డుల్లో స్వయంగా వెళ్లి రోగుల సమస్యలు, ఆసుపత్రిలో సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేషెంట్లు తమ సమస్యలు చెప్పుకునేందుకు స్వయంగా తన ఫోన్ నెంబర్ ఆస్పత్రి వద్ద ఏర్పాటు చేస్తానన్నారు. ఆసుపత్రిలో డయాలసిస్ పేషెంట్ల తాకిడి ఎక్కువగా ఉన్నందున రూ. 2కోట్లతో ప్రత్యేక వసతి ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. త్వరలోనే ఆసుపత్రి నూతన భవనాలు కూడా ప్రారంభోత్సవం చేస్తామని అన్ని రకాలుగా రోగులకు అండగా ఉండేందుకు సిబ్బందికి సూచనలు ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమం లో ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ తాతారావు, జనసేననాయకులు వర్తనపల్లి కాశి,అడపా ప్రసాద్, పైబోయిన వెంకట్రామయ్య,యాంట్లపాటి రాజు,పాలూరి వెంకటేశ్వరరావు, మైలవరపు రాజేంద్రప్రసాద్, మద్దాలమణికుమార్,అడ్డగర్ర సూరి, ఆడబాల మురళి,యడ్లపల్లి శ్రీరామ్,సూరపుశ్రీను,బయనపాలేపు ముఖేశ్ తదితరులు పాల్గొన్నారు.

# 25న చాంబర్స్ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా



**పాలకొల్లు,మేజర్ న్యూస్ :** ఏపీ నైపుణ్య అభివృద్ధి సంస్థ,ఛాంబర్స్ డిగ్రీ కళాశాల సౌజన్యంతో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు పాత్రికేయుల సమావేశంలో కళాశాల చైర్మన్ కె.వి ఆర్ నరసింహారావు తెలిపారు, ఈ మెగా జాబ్ మేళాను జలవనరులశాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొంటారని చెప్పారు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి , నరసాపురం ఆర్డిఓ దాసి రాజు , డిఎస్పి డాక్టర్ జి. శ్రీ వేదగౌరవ అతిథులుగా పాల్గొంటున్నారని ఆయన తెలియజేశారు. జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ అధికారి లోక్మాన్ మాట్లాడుతూ మెగా జాబ్ మేళాలో 20 నుంచి 25 అరబిందో,హెటిరో, మెడ్ ప్లస్ అపోలో ఫార్మసీ వంటి ఫార్మా కంపెనీలు, యాక్సిస్ బ్యాంక్ ఇండస్ బ్యాంక్ వంటి బ్యాంకింగ్ సెక్టార్లు, ప్రముఖ ఐటీ కంపెనీలు, జాతీయ అంతర్జాతీయ కంపెనీలు పాల్గొంటున్నాయని, ఈ జాబ్ మేళాలో వెయ్యి నుండి 1500 ఉద్యోగ అవకాశాలు పొందవచ్చునని, ఈ అవకాశాన్ని నిరుద్యోగ అభ్యర్థులందరూ వినియోగించుకోవాలని ఆయన కోరారు. అలాగే కళాశాల సెక్రటరీ కె.వి సీతారామరాజు మాట్లాడుతూ నైపుణ్య అభివృద్ధి సంస్థతో కలిసి చాంబర్స్ కళాశాలలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా పాల్గొని ఉద్యోగ అవకాశాలు కల్పించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.వెంకటేశ్వర రావు,ట్రెజరర్ ఆర్ ప్రవీణ్ భాను,డిస్టిక్ ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ వీ .వరలక్ష్మి ,జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ టీ. వాల్గా ,ప్లేస్మెంట్ ఆఫీసర్ యు.జానకి రామయ్య టి.మీనా పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్,అధికారులకు బహుమతిగా జాతీయ జెండాలు





**ఏలూరు,మేజర్ న్యూస్ :** ప్రముఖ సంఘ సేవకులు ,గాయకులు ఎస్ఎం సుభాని ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాలను జిల్లా అధికారులకు, ప్రభుత్వ కార్యాలయాలకు, విభిన్న స్వచ్ఛంద సంస్థలకు ఉచితంగా పంపిణీ చేసే కార్యక్రమం ప్రారంభమైంది. బుధవారం తొలుత జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి, డిఆర్ఓ విశ్వేశ్వరరావుకి జాతీయ జెండాని బహుకరించి , గత 30 సంవత్సరాలుగా సుభాని జాతీయ జెండాలను ఉచితంగా పంచే కార్యక్రమం గురించి, పనీ,పాట పేరు మీద మహిళలకు ఉచితంగా కుట్టుపని నేర్పించడం గురించి బహుజన ఆఫీసర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు దేవరకొండ వెంకటేశ్వర్లు వివరించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని కలెక్టర్, డిఆర్ఓ,విద్యుత్ శాఖ సూపర్ఇంటెండింగ్ ఇంజనీర్ సాల్మన్ రాజు, ఉన్నతాధికారులు సుభానిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విశ్రాంత తహసిల్దార్ గుబ్బల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ సంవత్సరం రాజ్యాంగ 75వ వార్షికోత్సవం ఉన్నందున ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగుర వేయించే హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని కూడా ప్రతిష్టాత్మకంగా చేపడుతున్నామన్నారు.

ప్రజా ప్రతినిధులను, ప్రముఖులను కలిసి జాతీయ జెండాలను వందలాదిగా బహుకరించడానికి ప్రణాళికను సిద్ధం చేశామని పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థి దివ్య అన్నారు. జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్యకు భారతరత్న అవార్డును ప్రకటించాలని రాష్ట్రపతి, ప్రధాన మంత్రిని కోరనున్నామని సుభాని కలెక్టర్ కి తెలిపారు. జాతీయ జెండా అమ్మకాలను, కొనుగోలును నిరోధించి, ప్రభుత్వమే ఉచితంగా బహుకరించాలన్నారు. తద్వారా ప్రతి వ్యక్తికి దేశం పట్ల భక్తి , బాధ్యత పెరుగుతాయన్నారు.

## డీ.ఎస్.సి అభ్యర్థులకు అనుభవజ్ఞులచే శిక్షణ

:మంత్రి రామానాయుడు




**పాలకొల్లు,మేజర్న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే డీ ఎస్సిలో మంచి ఫలితాలు వచ్చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబోయే డీఎస్సీ ఉచిత కోచింగ్ కు శిక్షణ ఇచ్చే ఉపాధ్యాయులతో పాలకొల్లు లైన్స్ కమ్యూనిటీ హాల్లో ఆయన సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి రామా నాయుడు మాట్లాడుతూ ఎమ్మెల్యే అంటే కేవలం ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడమే కాదని ప్రజల్లో సామాజిక సేవచైతన్య కార్యక్రమాలు తీసుకువెళ్లాల న్నారు. మొదట పాలకొల్లు నియోజక వర్గంలో సుమారు వంద నుంచి 150 మంది వరకు ఉంటారని భావించిన దరఖాస్తులు మాత్రం 600 నుంచి 700 వరకు వచ్చాయని మంత్రి తెలిపారు. అయినప్పటికీ తాను చేసే కార్యక్రమాలపై విశ్వసినీయత ఉండడం వల్లనే పెద్ద సంఖ్యలో శిక్షణకు ముందుకు వచ్చారని అందుకు అనుగుణంగానే ఏర్పాటు చేస్తున్నామన్నారు. శిక్షణకు సంబంధించి అవనిగడ్డకు చెందిన కోచింగ్ సెంటర్ నుంచి స్టడీ మెటీరియల్ను అందిస్తామని మంత్రి రామానాయుడు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతనికి మీరంతా ముందుకు వచ్చినం దుకు కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఉచిత శిక్షణ కమిటీ ప్రిన్సిపల్ సిహెచ్ఎస్ నాగలింగేశ్వరరావు, కన్వీనర్ దీప్తి అప్పారావు, కోఆర్డినేటర్ యు బంగారు బాబు, బొక్కా రమాకా ంత్, రావూరి విజయ్కుమార్,గండేటి వెంకటేశ్వర రావు,పెచ్చెట్టి బాబు, బిహనుమంత రావు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీలను పరిశీలించిన కమిషనర్



**నరసాపురం,మేజర్ న్యూస్ :** మున్సిపల్ కమిషనర్ ఎం అంజయ్య బుధవారం పలు వార్డుల పరిధిలో ప్రధాన డ్రైనేజీ లను పరిశీలించారు. ఈసందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ మురుగు సమస్యలు లేకుండా ప్రతి రోజు డ్రైనేజీ శుభ్రం చేసే పనులను చేపట్టామని చెప్పారు. మురుగు నీరు లేకుండా చేయడం వల్ల దోమల సమస్య రాదని,ప్రజలు అంటూ రోగాల భారిన పడకుండా ఉంటారని తెలిపారు. డ్రైనేజీలలో చెత్తాచెదారం,కాగితాలు, ప్లాస్టిక్ కవర్లు వేయకుండా ఉండాల్సిన బాధ్యత స్థానికులపై ఉందన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వీవర్స్ ఫెడరేషన్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్



**నరసాపురం,మేజర్న్యూస్ :** ఆలిండియా వీవర్స్ పెడరేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ నూతన సంవత్సర 2025 క్యాలెండర్ను బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విప్ బొమ్మిడి నాయకర్ ఆవిష్కరించారు. ప్రభుత్వ విప్ కార్యాలయంలో జరిగిన ఈకార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ సంయుక్త కార్యదర్శి అలంక నాగేశ్వర రావు, నరసాపురం కర్ణ భక్తుల సంఘం అధ్యక్షులు సమతం వెంకటేశ్వరరావు,ట్రెజరర్ సమతం శివప్రసాద్,డాక్టర్ లైసెట్టి రాజేంద్ర ప్రసాద్,ఆకాశపు వేణు, బాసిన కోటి, మావూరి ఆనంద్, ఉటుకురి చంటి, జిలగం వెంకట సత్యనారాయణ, తుతిక శ్రీనివాసరావు,నక్కినహరి,నల్లవెంకట్రావు,తిప్ప శ్యాంప్రసాద్, కటకం కామేశ్వరరావు , తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్



## – వ్యాధి నిర్ధారణ పరీక్షలు సద్వినియోగం చేసుకోండి

**ఏలూరు,మేజర్ న్యూస్:** ఇంటింటి సర్వేలో భాగంగా కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించి సకాలంలో చికిత్సఅందించాలని,వ్యాధిని సమూలంగా నిర్మూలించాలని ఏలూరు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అన్నారు. జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఫిబ్రవరి 2వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా నిర్వహించే కుష్టు వ్యాధిగ్రస్తుల గుర్తింపు కార్యక్రమంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ, జాతీయ ఆరోగ్య మిషన్, ప్రపంచ ఆరోగ్య సంస్థ సంయుక్తంగా కుష్టు వ్యాధిపై ప్రచురించిన అవగాహన పోస్టర్లు, కరపత్రాలను బుధవారం స్థానిక కలెక్టరేట్‌లో కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ కుష్టు వ్యాధి నిర్మూలనలో భాగంగా ఫిబ్రవరి 2వ తేది వరకు జిల్లాలో కుష్టు వ్యాధి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్విని యోగం చేసుకుని "కుష్టు" వ్యాధి రహిత జిల్లాగా తీర్చిదిద్దడంలో భాగస్వామ్యం కావాలన్నారు. కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్నవారికి వైద్య పరీక్షలు నిర్వహించి వ్యాధిగ్రస్తులను గుర్తించేందుకు ఫిబ్రవరి 2వ తేది వరకు మెడికల్ క్యాంపులను నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. చర్మంపై స్పర్శ,నొప్పి,దురదలేని మచ్చలు, చెవులపై, వీపుపై, ఎదపై నొప్పిలేని బుడిపులు,నొప్పిగావున్న నరములపై లక్షణాలకు అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో చికిత్స అందించబడు తుందన్నారు. కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా.మాలిని, జిల్లా కుష్టువ్యాధి నివారణ అధికారి డా. ఎమ్. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పరిమితికి మించి ఎరువులు వినియోగించవద్దు

### – వ్యవసాయ అధికారిణి పి.స్పందన



**పెనుగొండ,మేజర్ న్యూస్:** పెనుగొండ మండలంలో రబీ సీజన్లో ఇప్పటివరకు 9720 ఎకరాల్లో వరినాట్లు పూర్తయ్యాయని మండల వ్యవసాయ అధికారిని పి. స్పందన తెలియజేశారు.పెనుగొండ గ్రామంలో అడ్డపుంత వద్ద పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా స్పందన మాట్లాడుతూ పరిమితికి మించి ఎరువులను ఉపయోగిస్తే వచ్చే నష్టాలను తెలియజేశారు. నత్రజని ఎరువులు ఎక్కువగా వాడడం వల్ల బ్యాక్టీరియా ఎండు తెగులు సోకే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు.సూడోమోనాస్ జీవ నియంత్రణ ఎరువులు వాడడం వల్ల తెగుళ్లు నివారించవచ్చని తెలిపారు. కాండం తొలుచు పురుగును నివారించుటకు క్లోరి ఫైరిఫాస్ 20 ఈసి ఒక లీటర్ నీటికి లేదా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ లీటర్ నీటికి వాడడం వలన తల్లి పురుగులను కూడా నివారించవచ్చు అన్నారు. అదే విధముగా రైతులందరూ వారు ఊడ్చిన వరి రకమును ఇతర వివరాలను రైతు సేవ కేంద్రం వద్ద సిబ్బందికి తెలియజేసి పంటను నమోదు చేసుకోవాల్సిందిగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, సిబ్బంది పాల్గొన్నారు

# ప్రజానాట్యమండలి నేత వెంకటనారాయణకు మాతృ వియోగం

**ఏలూరు,మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు పల్లి వెంకటనారాయణ తల్లి పల్లి సుబ్బలక్ష్మి (69) మృతికి సిపిఐ ఏఐటియుసి ఏపీ ప్రజానాట్యమండలి నాయకులు సంతాపం తెలిపారు. బుధవారం అనారోగ్యంతో ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో సుబ్బలక్ష్మి తుది శ్వాస విడిచారు.

ఆమె భర్త పల్లి గంగరాజు సిపిఐ పార్టీలో గ్రామ కార్యదర్శిగా పలు కార్యక్రమాలు గతంలో చేశారు.

ఆమెకు ఇద్దరు కుమారులు ఒక కుమార్తె గలరు. సుబ్బలక్ష్మి మృతి వారి కుటుంబానికి తీరని లోటు అని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బండి వెంకటేశ్వర్‌రావు, ఏఐటీయూసీ ఏలూరు జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే, జిల్లా సహాయ కార్యదర్శి భజంత్రీ శ్రీనివాసరావు, జిల్లా కోశాధికారి పుప్పాల కన్నబాబు,ఏపీ ప్రజానాట్య మండలి జిల్లా కన్వీనర్ బల్ల కనక దుర్గారావు తదితరులు తీవ్ర సంతాపం తెలిపారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

# ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేస్తే ఉపేక్షించేది లేదు

### – చినఅమిరం పూర్వపు పంచాయతీ కార్యదర్శి కృష్ణంరాజు పై చర్యలు షురూ

### – గ్రామ పంచాయతీ జమల ఖాతా నందలి రూ.2,73,96,264లను దుర్వినియోగం



**భీమవరం,మేజర్‌న్యూస్:** ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి స్పష్టం చేశారు. ఇటీవల భీమవరం మండలం చినఅమిరం గ్రామ పంచాయతీ పూర్వ పంచాయతీ కార్యదర్శి ఎస్.కె.జి.కృష్ణంరాజు చినఅమిరం గ్రామ పంచాయతీ నందు పనిచేసిన కాలంలో నిధులు దుర్వినియోగం చేశారని బుద్ధరాజు వెంకట రామకృష్ణ, సత్య సూర్య సుబ్బరాజులు ఆరోపణ చేస్తూ పిజిఆర్ఎస్ నందు అందజేసిన ఫిర్యాదుకు పురస్కరించుకొని జిల్లా పంచాయతీ అధికారి అరుణ శ్రీ పర్యవేక్షణలో నరసాపురం డివిజనల్ పంచాయతీ అధికారిని విచారణ కమిటీ అధికారిగా నియమించి, వీరికి సహాయంగా నరసాపురం డీ ఎల్ పిఓ కార్యాలయపు పరిపాలన అధికారి, ఏడుగురు పంచాయతీ కార్యదర్శులు, ఇద్దరు జూనియర్ అసిస్టెంట్ లతో కూడిన టీంను ఏర్పాటు చేసే విచారించడం జరిగిందన్నారు. విచారణ బృందం సభ్యులు చినఅమిరం గ్రామ పంచాయతీ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి 2019 నుండి సెప్టెంబర్ 2024 వరకు చినఅమిరం గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన ఎస్.కె.జి. కృష్ణంరాజు చినఅమిరం గ్రామ పంచాయతీ జమల ఖాతా నందలి రూ.2,73,96,264 ల నిధులను దుర్వినియోగం చేసినట్లు నరసాపురం డివిజనల్ పంచాయతీ అధికారి నివేదిక సమర్పించడం జరిగిందని తెలిపారు. సదరు నివేదికను అనుసరించి చినఅమిరం గ్రామ పంచాయతీ పూర్వ పంచాయతీ కార్యదర్శి ఎస్.కె.జి. కృష్ణంరాజుపై క్రిమినల్ చర్యలకు ఉపక్రమిస్తూ అరెస్టుకు ఇప్పటికే ఆదేశించడం జరిగిందని, తదుపరి క్రమశిక్షణ చర్యలు తీసుకొనుటకు రాష్ట్ర పిఆర్ఆర్‌డి శాఖ కమీషనర్ ద్వారా ప్రభుత్వమునకు నివేదిక సమర్పించి, అరెస్టు కూడా సిఫార్సు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కేసు విషయమై నిరంతర పర్యవేక్షణ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

# నిరుపేద వృద్ధుల ఆశ్రమం ప్రారంభం



**కలిదిండి,మేజర్ న్యూస్,** నిరుపేద వృద్ధులను ఆదుకోవడం నిజమైన మానవత్వం అని అగ్నికుల క్షత్రియ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంద్రాజు శ్రీనివాసరావు అన్నారు. కలిదిండి మండలం పెదలంక పంచాయతీ పరిధిలో శివ దుర్గ సేవా ట్రస్ట్ పంతగాని వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న నిరుపేద వృద్ధుల ఆశ్రమం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజంలో నిరాదానికి గురైన వృద్ధులను ఆదుకోవడం చాలా అభినందించదగ్గ విషయమనితెలిపారు. శివ దుర్గ సేవా ట్రస్ట్ మరిన్ని మంచి కార్యక్రమాలు చేసి ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీ చైర్మన్ ముద్దం భోగేశ్వర రావు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ అయినాల బ్రహ్మాజీ, జాన్ మంగాచార్యులు,దుగ్గిరాల శామ్యూల్,దుగ్గిరాల పరమేశ్వరరావు, కోకా రాజు వాతాడి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# విఆర్ఓ డేవిడ్ రాజుకు ఎమ్మెల్యే నాయకర్ నివాళులు



**నరసాపురం,మేజర్ న్యూస్ :** మండలంలోని తూర్పుతాళ్లు విఆర్ఓగా పనిచేస్తున్న పల్లి కొండ డేవిడ్ రాజు విధి నిర్వహణలో ఉండగా గుండె పోటుతో మృతి చెందారు. బుధవారం మొగల్తూర్ లోని డేవిడ్ రాజు స్వగృహంలో ఆయన భౌతికయానికి ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన టిడిపి బిజెపి నాయకులు జన సైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# కాళీపట్నం భూములపై జేసి విచారణ



**భీమవరం,మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టరేట్ జిల్లా జాయింట్ కలెక్టర్ చాంబర్లో మొగల్తూరు మండలం కాళీపట్నం జమీందారి భూములు రద్దు చట్టం అనుసరించి కాళీపట్నం భూముల యజమానులకు రైతు వారి పట్టాలు మంజూరు కొరకు 20 మంది రైతులకు సంబంధించి జిల్లా జాయింట్ కలెక్టర్, సెటిల్మెంట్ అధికారి టి.రాహుల్ కుమార్ రెడ్డి బుధవారం విచారణ చేపట్టారు. ఈ విచారణ సమావేశంలో సంబంధిత అధికారులు భూమి యజమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సంబంధిత భూ యజమానులు వారి వద్ద ఉన్న హక్కు పత్రాలు దాఖలు చేయాలని,వారికి సంక్రమించిన హక్కు పత్రం రుజువు,ఎంజాయ్మెంట్ దరిమెల రైతు వారి పట్టాలు మంజూరుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. ఈ విచారణ సమావేశంలో కలెక్టరేట్ ల్యాండ్ సూపర్డెంట్ సిహెచ్ రవికుమార్, మొగల్తూరు తాసిల్దార్ రాజ్ కిషోర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 24 నుండి పట్టిసీమ పాయింట్ నుంచి అందుబాటులోకి ఇసుక




**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ జిల్లా స్థాయి ఇసుక కమిటీ చైర్మన్ కె.వెట్రిసెల్వి అధ్యక్షతన స్థానిక కలెక్టరేట్ గౌతమి సమావేశ మందిరంలో బుధవారం జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లాలోని పట్టిసీమ డీ- సిల్టేషన్ ఇసుక పాయింట్ నుంచి ఈ నెల 24వ తేదీ నుంచి ప్రజలకు ఇసుక అందుబాటులో ఉంచేందుకు ఇసుక కార్యకలాపాలు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.పట్టిసీమ డీసిల్టేషన్ ఇసుక పాయింట్ నందు పడవల ద్వారా ఇసుకను తెచ్చుటకు గాను జిల్లా స్థాయి ఇసుక కమిటీ ఒక టన్నుకు ధరను రూ. 165 డి-సిల్టేషన్ చార్జిగా నిర్ణయించారు. అడ్మినిస్ట్రేషన్,జి.ఎస్.టి,తదితర చార్జీలను కలుపుకొని వినియోగదారుని ధర ఒక టన్నుకు రూ. 198గా సమావేశంలో నిర్ణయించారు.సి.సి. కెమారాల నిఘా ద్వారా పట్టిసీమ డి-సిల్టేషన్ పాయింట్ కార్యకలాపాలు పర్యవేక్షించ బడతాయన్నారు. ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే కార్యకలాపాలు నిర్వహించాలని సమావేశంలో తీర్మానించారు. పట్టిసీమ డి సిల్టేషన్ ఇసుక పాయింట్ నందు పడవల లభ్యత వాటి సామర్థ్యం ఆధారంగా రోజుకు 400 టన్నుల వరకు మాత్రమే ఇసుక ఉత్పత్తి, సరఫరాకు పరిమితి విధించారు, సమావేశంలో జాయింట్ కలెక్టర్ పి.ధాత్రి రెడ్డి, ఐ.టి.డి.ఏ,ప్రాజెక్టు అధికారి కె.రాములు నాయక్, ధవలేశ్వరం గోదావరి హెడ్ వర్క్స్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్,ఆర్డబ్ల్యూఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, గ్రౌండ్ వాటర్ ఉప సంచాలకులు, ఏలూరు, జంగారెడ్డిగూడెం,ఆర్.టీ.వో లు, పోలవరం, కుక్కునూరు తహసీదార్లు ,తదితర అధికారులు హాజరైయ్యారు.

# పోలీస్ డైరీ ఆవిష్కరించిన జిల్లా ఎస్పి ప్రతాప్ శివ కిషోర్




ఏలూరు,మేజర్ న్యూస్: జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో గల సమావేశ మందిరంలో ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ పోలీస్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో రూపొందించిన పోలీస్ డైరీ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఎంతో కష్టపడి సిబ్బందికి నిత్యం ఉపయోగపడే విధంగా అన్ని అంశాలలో క్రోడీకరించి సిబ్బందికి డైరీని రూపొందించిన ఏలూరు జిల్లా పోలీస్ అధికారుల సంఘం,ఆర్ఐ పవన్ కుమార్ ఎంతో కష్టపడి డైరీని రూపొందించారని వారిని అభినందించారు.

ఈ డైరీ ప్రతి ఒక్క సిబ్బంది ప్రతిరోజు నిర్వర్తించే ఉద్యోగ నిర్వహణ కార్యక్రమాలలో చాలా ఉపయోగకరంగా ఉంటుందని సిబ్బందికి కావాల్సిన అన్ని అంశాలలో సహాయపడుతుందని దీన్ని రూపొందించినటువంటి సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్యచంద్రరావు, ఏ ఆర్ అదనపు ఎస్పీ ఎన్ ఎస్ ఎస్ శేఖర్,ఏలూరు డిఎస్పీ డి టి సి బి ఎస్ పి ప్రసాద్ రావు,ఏ ఆర్ డి ఎస్ పి చంద్రశేఖర్, పోలీస్ ప్రధాన కార్యాలయం ఏ.ఒ బి.వి.ఎస్ ఆర్.కె నాయక్, పోలీస్ కార్యాలయం సువర్చల, ఆర్ఐ పవన్ కుమార్, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు ఆర్ నాగేశ్వరరావు,జాయింట్ సెక్రెటరీ శానం రమేష్ బాబు పోలీస్ సిబ్బంది,ప్రధాన కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పోలీసులకు ఆశ్రం ఆసుపత్రిచే 40 బారికేడ్లు బహుకరణ



ఏలూరు,మేజర్ న్యూస్: రహదారి భద్రతా వారోత్సవాలను పురస్కరించుకుని ఏలూరు ఆశ్రమ హాస్పిటల్ డైరెక్టర్ గోకరాజు రతీ దేవి, ఆశ్రమ యాజమాన్యం ఏలూరు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లకు 40 ట్రాఫిక్ బ్యారికెడ్ లను బహుకరించారు. ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం వద్ద ఆశ్రమ హాస్పిటల్ యాజమాన్యం వారు 40 బ్యారీ కేడ్ లను జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్కి అందచేశారు. ఈ సందర్భముగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా రహదారి ప్రమాదాల నివారణ కొరకు ప్రజల సహకారంతో రహదారి ప్రమాదాల నివారణ కొరకు వాహనాల వేగ నియంత్రణ కొరకు బ్యారికెడ్లను ఉపయోగించి ప్రమాదాలు అరికట్టడం జరుగుతుంద ని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్య చంద్రరావు,డిఎస్పీ డి శ్రావణ్ కుమార్,ఎస్ బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు ఏలూరు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ లక్ష్మణరావు , 1 టౌన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఏలూరు 2 టౌన్ ఇన్స్పెక్టర్ వై వి రమణ 3 టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు ఏలూరు రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ దుర్గాప్రసాద్, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సమాజంలో జరుగుతున్న నేరాలపై విద్యార్థులకు అవగాహన



**పెదవేగి,మేజర్ న్యూస్:** బాలికలు, మహిళలు, వృద్ధుల రక్షణ కొరకు ఏలూరు జిల్లా ఎస్పీ ఏర్పాటు చేసిన వాట్స్ అప్ నెంబర్ 9550351100 కు సమాచారం అందించిన వారికి త్వరితగతిన పోలీస్ సేవలు అందించడం జరుగుతుంది అని, మీ చుట్టుప్రకాల జరిగే అసాంఘిక కార్యకలాపాలను గురించి ఈ వాట్సాప్ నెంబర్ కు తెలియ చేయాలని అభయ మహిళా రక్షక దళ సభ్యులు ప్రజలకు అవగాహన కల్పించారు.అభయ మహిళా రక్షక దళ సభ్యులు అభయ వాహనం ద్వారా బుధవారం పెదవేగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు,వివిధ ప్రాంతాలలో తిరుగుతూ సైబర్ నేరాల నివారణ కొరకు జాబు ఫ్రాడ్స్, లోన్ ఫ్రాడ్స్, ఏపీకే యాప్ల ద్వారా జరిగే మోసాల గురించి ప్రజలకు దృశ్య రూపంలో వివరించిన అభయ రక్షక మహిళా దళ సభ్యులు సోషల్ మీడియా ద్వారా వెలువడే ముప్పులపై అవగాహన కల్పించారు. అత్యవసర సహాయం కొరకు టోల్ఫ్రీ నెంబర్ డయల్ 112 సేవల గురించి వివరించారు. బాల్య వివాహాలు చేసేవారిపై తక్షణ చర్యలు తీసుకోవడం కోసం 1098 నెంబరు కు ఫిర్యాదు చేయాలని సూచించారు.సైబర్ నేరాలకు గురైన వారు వెంటనే సైబర్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 నెంబరు ద్వారా ఫిర్యాదు చేస్తే తక్షణ సెంట్రల్ సైబర్ సెల్ వారి సహాయం అందుతుందని వివరించారు. ఈ ప్రచార కార్యక్రమం ద్వారా సురక్షిత సమాజ నిర్మాణానికి అవసరమైన సమాచారాన్ని ప్రజలకు అభయ రక్షక దళ సభ్యులు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

## పశువులకు వ్యాపించే వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలి



**పెదవేగి ,మేజర్ న్యూస్ :** పశువులకు వ్యాపించే వ్యాధులు పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని పెదవేగి మండలం పశు వైద్యాధికారులు తారకేశ్వర రావు, ఫౌజియా తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 20వ తేదీ నుండి 31వ తేదీ వరకు పశు వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగిందని, దీనిలో భాగంగా పెదవేగి మండలంలో పశు వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి పశువులకు వ్యాపించే వ్యాధులకు చికిత్సలు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ వైద్య శిబిరాల్లో భాగంగా బుధవారం జగన్నాధపురం గ్రామంలో నిర్వహించిన పశు వైద్య శిబిరంలో సుమారు 20 గేదెలకు, 50 మేకలు గొర్రెలకు నట్టల నివారణ, గర్భకోశ వ్యాధులకు సంబంధించి చికిత్సలు చేయడం జరిగిందనివారు అన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

**- ఐటిడిఏ పీవో శ్రీరాములు నాయక్**



**బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్:** గిరిజనులు ఎదుర్కొంటున్న వివిధ రకాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఐటిడిఏ పీవో శ్రీరాములు నాయక్ అన్నారు. మండలంలోని కోట రామచంద్రపురం ఐటిడిఏ వద్ద బుధవారం గిరిజన దర్బార్ నిర్వహించారు. గిరిజనుల నుండి ఐటిడిఏ పీవో శ్రీరాములు నాయక్ వినతి పత్రాలు స్వీకరించారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ద్వారా తమకు రావలసిన నగదు తమకు ఇప్పించాలని కోరుతూ కుకునూరు, వేలేరుపాడు మండలాలకు చెందిన గిరిజనులు వినతి పత్రాన్ని అందజేశారు. అలాగే గ్రామాల్లోని మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ పలువురు వినతి పత్రాలను అందజేశారు. గిరిజన దర్బార్లో వినతులు వెల్లు వెత్తాయి. తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏజెన్సీ ప్రాంతంలోని వివిధ మండలాలకు ప్రజలు వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా గిరిజనులు ఉద్దేశించి పిఓ శ్రీరాములు నాయక్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారా నికి కృషి చేస్తామని తెలియజేశారు. ఆయా గ్రామాల్లో పర్యటించి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వెంటనే పరిష్కరిస్తామన్నారు.

## పన్నుల వసూళ్లు పూర్తి చేయాలి : ఎంపిడిఓ శ్రీనివాస్



**ఇరగవరం మేజర్ న్యూస్ :** మండలంలో 2024-2025 సంవత్సరం గ్రామాల్లో ఇంటి పన్ను, నీటిపన్ను, గ్రంధాలయ పన్నులు వసూలు పూర్తిచేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఏ.శ్రీనివాస్ పంచాయతీ అధికారులను అదేశించారు. మండలంలో ఇప్పటికే వివిధ పన్నులు వసూలు ప్రక్రియ ప్రారంభమైనట్లు ఆయన చెప్పారు. ప్రజలు పన్నులు చెల్లిపులు చేయాలని కోరారు. పంచాయతీల పని తీరు పై ప్రతిరోజూ ఎంపిక చేయబడిన కార్యాలయాలను తనిఖీ చేస్తున్నట్లు చెప్పారు. పంచాయతీ సంబంధిత అధికారులు పనితీరులో ఎటువంటి ఆలసత్వం వహించినా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. గ్రామాల్లో వివిధ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ తనిఖీల్లో క్షేత్రస్థాయితో పాటు రికార్డులు పరిశీలన జరుగుతుదాని దీనికి పంచాయతీ లకు ఎటువంటి ముందస్తు సమాచారం ఉండదన్నారు. అందరు సిబ్బంది ఆయా పంచాయతీలలో అందుబాటులో ఉండాలని సూచించరు.

# వైద్య రంగానికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల ప్రాధాన్యత





**– కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ**

**తణుకు,మేజర్ న్యూస్:** తణుకు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్, కమిటీ చైర్మన్ చదలవాడ నాగరాణి అధ్యక్షతన బుధవారం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల సహాయం మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ, తణుకు నియోజకవర్గ శాసనసభ్యులు,కమిటీ కో చైర్మన్ ఆరుమిల్లి రాధాకృష్ణ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల సహాయం మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ మన జీవన విధానంలో అన్నింటికంటే ముఖ్యమైనది వైద్యం అన్నారు. భారత ప్రధాని స్వర్గీయ అటల్ బిహారీ వాజ్ పాయ్ విద్యా, వైద్యం ఉచితంగా ఇస్తే మిగతావి ఏమి ఉచితంగా ఇవ్వాల్సిన అవసరం లేదని అనేవారిని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైద్యానికి తొలి ప్రాధాన్యతను ఇవ్వడం జరుగుతుందన్నారు. అన్ని నియోజకవర్గాల్లో డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటుకు ఆలోచన చెసి ఆ దిశగా చర్యలను చేపట్టడం జరిగిందన్నారు. అత్తిలిలో కూడా డయాలసిస్ కేంద్రం ఏర్పాటుకు నిధులను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. తణుకు ఆసుపత్రి అభివృద్ధికి సంబంధించిన పనుల అంచనాల నివేదికను అందజేస్తే అవసరం మేరకు నిధులను మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. కాయకల్ప ప్రోగ్రాం కింద రాష్ట్రవ్యాప్తంగా 10 అవార్డులు ఇవ్వగా మన జిల్లాలోని ఆరు ఆసుపత్రులకు అవార్డులు అందుకోవడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు.ఒక అవార్డు తాడేపల్లిగూడెం ప్రభుత్వాసుపత్రికి, ఐదు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు రావడం జరిగింది అన్నారు. తణుకు ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యవసర వైద్య నిమిత్తం ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుకు ప్రతిపాదనను పంపడం జరిగిందని తెలిపారు. అలాగే ఐసీయూ, ఎమ్ ఆర్ ఐ, సిటీ స్కాన్ ఏర్పాటుకు 16వ ఫైనాన్స్ ఫండ్స్ నుండి మంజూరుకు ప్రతిపాదనను సమర్పించడం జరిగిందన్నారు. ఆసుపత్రి నూతన భవనాల ఏర్పాటుకు పాత బిల్డింగులను కూల్చేందుకు అవసరమైన అనుమతులు, బ్లడ్ బ్యాంకు, డిస్టిక్ పబ్లిక్ హెల్త్ ల్యాబ్ ల ఏర్పాటుకు ప్రతిపాదనలను పంపడం జరిగిందన్నారు. తణుకు ఆసుపత్రి నందు ప్రధానంగా ఐసియు, సిటీ స్కాన్, ఎమ్ఆర్ ఐ, ట్రామా కేర్ ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని గుర్తించి ప్రతిపాదనను నివేదించడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు.లైన్స్ క్లబ్ సహకారంతో ప్రస్తుతం 10 యూనిట్ల డయాలసిస్ కు అదనంగా మరో ఐదు యూనిట్లు ఏర్పాటు చేస్తే మొత్తం మొత్తం 15 యూనిట్లకు పెంచడం జరిగిందని తెలిపారు. బ్లడ్ బ్యాంకు కూడా నిధులను కేటాయించడం జరిగిందని త్వరలో అందుబాటులో తీసుకు రావడం జరుగుతుందని తెలిపారు. తణుకు నియోజవర్గంలో వివిధ పనుల నిమిత్తం రూ.1.5 కోట్లు పార్లమెంటు సభ్యులు నిధులను అందజేసినందుకు కేంద్రం మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. అత్తిలిలో రూ.75 లక్షలతో డయాలసిస్ యూనిట్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. సింథటిక్ ఒక ట్రాక్ కు రూ.30 లక్షలు, ఇరగవరం గ్రామంలో స్మశాన వాటిక అభివృద్ధికి రూ.20 లక్షలు, వేల్పూరు వాకింగ్ ట్రాక్ కు రూ.25 లక్షలు ఖర్చు చేయునట్లు తెలిపారు. రానున్న ఆరు నెలల్లో నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులను చేపట్టి పూర్తి చేయనున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. ఈ సమావేశంలో డి సి హెచ్ ఎస్ డా.పి.సూర్యనారాయణ, మెంబర్ కన్వీనర్ డాక్టర్ వి.అరుణ, కమిటీ సభ్యులు వల్లూరి గంగరావు, సుంకర ప్రసాద్, వి. జాన్ లిల్లీ, టి.రామ్ కుమార్, యు ఎస్ వై రాజాబాబు, కె ధనలక్ష్మి కిరణ్మై, విజయవత్ కనరాజ్, డా.అయేషా ఖాన్ పతాన్, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయమూర్తిని అని మోసగించి పెళ్లి చేసుకున్న యువకుడి అరెస్టు

**ఏలూరు,మేజర్న్యూస్ :** ఏలూరు నగరానికి చెందిన మహిళను తాను న్యాయమూర్తినిఅని మ్యాట్రిమోనీలో వివరాలు పొందు పరిచి మోసగించిన కేసులో నామాల నరేందర్ అనే యువకుడిని పోలీసులు అరెస్టు చేశారు. ప్రేమ ముసుగులో మహిళను పెళ్లి చేసుకొని రూ.25 లక్షలు కట్నంగా తీసుకున్నాడాని పోలీసులకు ఫిర్యాదుఅందింది. బుధవారం రాత్రి ఏలూరు డిఎస్పి శ్రావణ్ కుమార్ విలేఖర్లకు వివరాలు తెలిపారు. మోసపోయిన మహిళా పోలీసులను ఆశ్రయించిన వైనం. పరారీలో నిందితుడు. పక్కా సమాచారంతో రైల్వే స్టేషన్ లో రైలు తనిఖీ చేసి మరి. నిందితుడునీ అరెస్ట్ చేసిన మహిళ పోలీసు స్టేషన్ ఎస్ఐ క్రాంతి ప్రియ. కనుక పెళ్లి సమయంలో కచ్చితంగా వివరాలు తెలుసుకోవాలని, గతంలో కూడా



ఇటువంటి కేసులు నమోదు అయ్యాయని, సమస్యలు ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని డిఎస్పి కోరారు.

# పూర్వ విద్యార్థులు దాతలుగా ముందుకు రావడం అభినందనీయం



**భీమడోలు,మేజర్ న్యూస్:** విద్యార్థులను ప్రోత్సహించేందుకు, మార్గదర్శకం సూచించేందుకు పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు దాతల రూపంలో ముందుకు రావడం అభినందనీయమని, ఇతరులకు ఆదర్శప్రాయమని భీమడోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాసరావు తెలిపారు. పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థి, ప్రస్తుతం ఎన్నారై గా ఉన్న కఠారి పుణ్యమూర్తి తన తండ్రి కోరు మాస్టారుగా పూర్వపు భీమడోలు సమితి వ్యాప్తంగా గుర్తింపు పొందిన కఠారి కోరుకొండ నాగేశ్వర నరసింహమూర్తి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం మాదిరిగానే ప్రస్తుత సంవత్సరం కూడా గత సంవత్సరం నిర్వహించిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో తొలి మూడు స్థానాలు దక్కించుకున్న విద్యార్థులకు ప్రోత్సాహకంగా నగదు పురస్కారాలతోపాటు, జ్ఞాపకార్థంగా షీల్డ్ లను అందజేస్తున్నారు. ఇదే క్రమంలో పాఠశాలలో బుధవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో గత విద్యా సంవత్సరం నిర్వహించిన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానాన్ని దక్కించుకున్న షేక్ సబీనాకు 5వేల రూపాయలు నగదు, షీల్డ్ కేటాయించారు. ఇదేవిధంగా ద్వితీయ తృతీయ స్థానాల్లో దక్కించుకొన్న జహనా రజిత, నవ్యశ్రీలకు రూ.4వేల ,రూ.3వేల నగదు పురస్కారంతోపాటు పురస్కారంతోపాటు షీల్డ్ లను అందజేశారు. పాఠశాల ఆవరణలో బుధవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఎన్ఆర్ఐ కటారి పుణ్యమూర్తి తన కుటుంబ సభ్యుల మధ్య. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కటారి కోరు మాస్టారు స్మారక ప్రతిభ పురస్కారాలను అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ, స్మారక ప్రతిభా పురస్కారాలు రూపంలో విద్యార్థులకు అందజేసిననగదు.వారి భవిష్యత్తు అవసరాలకు సహకరిస్తుందని అన్నారు. కార్యక్రమంలో పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు అహమ్మద్‌తో పాటు కటారి భీమేశ్వరరావు, కృష్ణ ప్రమోజిత, కటారి వీర వెంకట సత్యనారాయణ ఉపాధ్యాయులు అనిల్ పాల్గొన్నారు.

# రీసర్వే గ్రామ సభల్లో అందిన అర్జీలు త్వరితగతిన పరిష్కరించాలి





**ఏలూరు,మేజర్ న్యూస్:** రెవిన్యూ సదస్సుల్లో, రీసర్వే గ్రామ సభల్లో అందిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో వివిధ రెవిన్యూ అంశాలపై ఏలూరు డివిజన్ తహశీల్దార్లు, రెవిన్యూ అధికారులతో జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి సమీక్షించారు. ఈ సమావేశంలో రీసర్వే గ్రామసభలలో వచ్చిన అర్జీల నమోదు మరియు పరిష్కారము, రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీల నమోదు, పరిష్కార ప్రక్రియ పురోగతి, 22 కేసుల స్థితి, వెబ్ ల్యాండ్ పోర్టింగ్/కరెక్షన్ కేసుల స్థితి, పిజిఆర్ఎస్ ఫిర్యాదులు స్థితి, ల్యాండ్ బ్యాంక్ పురోగతి, ఎపిసేవా, మీసేవలో పెండింగ్‌లో ఉన్న బిఎస్–ఎల్ఎ కేసుల క్లియరెన్స్ స్థితి , పునః సర్వేపై స్థితి,భూసేకరణ మరియు భూమి అన్యాక్రాంతం కేసులపై స్థితి తదితర అంశాలపై సమీక్షించారు. ఈ అంశాలకు సంబంధించి త్వరితగతిన పురోగతి సాధించాలని ఆదేశించారు. సమావేశంలో ఏలూరు ఆర్డిఓ అచ్యుత అంబరీష్, తహశీల్దార్లు, రి–సర్వే డిప్యూటీ తహశీల్దార్లు, మండల సర్వేయర్లు, డిప్యూటీ ఇన్స్పెక్టర్ సర్వే హాజరయ్యారు.

# 23,24 తేదీలలో మంగళగిరిలో జాతీయ అంతర్జాతీయ వెబ్‌నార్

**కైకలూరు,మేజర్ న్యూస్,** స్థానిక వై.వి.ఎన్.ఆర్ కళాశాల కైకలూరు, ఏలూరు ప్రభుత్వ కళాశాల ,ఎస్‌విఆర్ఎం కళాశాల నగరం వారి సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల23,24 తేదీలలో మంగళగిరి లో రెండు రోజులు అంతర్జాతీయ వెబ్‌నార్ నిర్వహించుచున్నారు. ఈవెబ్‌నార్‌లో అంతర్జాతీయ జాతీయస్థాయి శాస్త్రవేత్తలు పాల్గొని మెటీరియల్స్ సైన్స్ విభాగ పరిశోధనల గురించి ప్రసంగిస్తారు. ముఖ్య అతిథిగా డాక్టర్ సిహెచ్ కృష్ణ జాయింట్ డైరెక్టర్ కాలిజెట్ ఎడ్యుకేషన్ పాల్గొని ప్రారంభ ఉపన్యాసం చేస్తారు. ఈవెబ్‌నార్‌లో జాతీయ అంతర్జాతీయ శాస్త్రవేత్తలతో పాటు అన్ని డిగ్రీ కళాశాలలు లెక్చరర్స్ విద్యార్థులు పాల్గొంటారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై శ్రీలత ఒక ప్రకటనలో తెలియజేశారు.

# నేటి నుండి హేలాపూరి బాలోత్సవం

**– వట్లూరులోని సిద్ధార్థ క్వెస్ట్ స్కూల్ వేదికగా 5వ పిల్లల సంబరాలు**



**ఏలూరు,మేజర్న్యూస్:** హేలాపురి బాలోత్సవం 5వ పిల్లలసంబరాలు ఈనెల23నుండి26వరకు జరుగుతున్నాయని హేలాపురి బాలోత్సవం ఆహ్వాన సంఘం చైర్మన్ ఆడుసుమిల్లి నిర్మల అధ్యక్షులు ఆలపాటి నాగేశ్వరరావు ప్రధాన కార్యదర్శి దేవరకొండ వెంకటేశ్వర్లు, నిర్వాహక కార్యదర్శి గుడిపాటి నరసింహారావు ప్రకటించారు. అన్నే భవనం నందు బాలోత్సవం ఆఫీసు వద్ద బుధవారం జరిగిన బాలోత్సవం సన్నాహక కార్యక్రమంలో వారు మాట్లాడారు. 2019 నుండి హేలాపురి బాలోత్సవం నిర్వహిస్తున్నామని చెప్పారు. హేలాపురి బాలోత్సవానికి విద్యార్థులు,వారి తల్లిదండ్రులు పెద్దల నుండి అపూర్వమైన స్పందన వస్తోందన్నారు. వట్లూరులో ఉన్న సిద్ధార్థ క్వెస్ట్ స్కూల్ నందు బాలోత్సవం జరుగుతుందన్నారు. 69 అంశాల్లో నర్సరీ నుండి పదవ తరగతి విద్యార్థులు తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శించే వేదికగా బాలోత్సవం కొనసాగుతోందని వివరించారు. 23న ఉదయం 10 గంటలకు కరెన్సీ నోట్లు,ఫాన్సీ కాయిన్స్,మోటివేషన్ ఎగ్జిబిషన్‌తో బాలోత్సవ కార్యక్రమాలు ప్రారంభమవుతాయని తెలిపారు. బాలోత్సవ కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.